తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం 31 జులై 2025
పేజీలు : 8
Follow :



## రేషన్‌కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

### లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్..



**చింతపల్లి,జూలై 30 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు, చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన పాల్గొని లబ్దిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో 84% మంది సన్న బియ్యంతో లబ్ధి పొందుతున్నారని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల గుండె చప్పుడును విని, ప్రజల అవసరాలను తీర్చేలా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. గత పదేళ్లలో రేషన్ కార్డులు, ఇళ్లు అందించని మునుపటి ప్రభుత్వంతో పోలిస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మండలం లో మొత్తం 1666 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిందన్నారు, అర్హులైన పేదలకు సన్న బియ్యం అందిస్తోందన్నారు. రేషన్ కార్డుల ద్వారా ఆరోగ్య సేవలు, ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామని, హామీలను నెరవేర్చుకుంటూ వస్తున్నామని చెప్పారు.సన్న బియ్యం పంపిణీ, ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, నాణ్యమైన విద్య కోసం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, ఉన్నత విద్యకు ఆర్థిక సాయం, యువతకు సొంత వ్యాపారాల కోసం రుణాలు, మహిళలకు లక్షల కోట్ల వడ్డీ రహిత రుణాల ద్వారా కోటి మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు..ప్రజా ప్రభుత్వం పేదల కోసం రేషన్ కార్డులు పంపిణీతో పాటు వారికి సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం చేబడుతున్నాం.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 9 రోజులలోనే 9000 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు రైతుల

మిగతా 8లో



## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా యానాల దామోదర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

### విజయవంతంగా ముగిసిన సిపిఐ జిల్లా 4వ మహాసభలు

**భువనగిరి, జులై 30 (జనంసాక్షి)** సిపిఐ పార్టీని యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్మాణ పరంగా బలోపేతం చేసి, మహాసభలో చేసిన 15 తీర్మానాలపై భవిష్యత్తులో పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని, స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. భువనగిరి పట్టణంలోని రాఘవేంద్ర హెూటల్ హాల్ లో నిర్వహించిన వేలేఖరుల సమావేశం నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో నిన్న 29 జూలై 2025 నాడు జరిగిన సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభలో ముఖ్యఅతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మరియు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోద శ్రీరాములు హాజరైనారని రాష్ట్ర నాయకత్వం సమీక్షంలో 17 మంది కార్యవర్గ సభ్యులుగా మరియు 45 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అందులో సిపిఐ జిల్లా కార్యదర్శిగా యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులుగా బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, కార్యవర్గ సభ్యులుగా బండి జంగమ్మ, కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, ఎండి ఇమ్రాన్, బోడ సుదర్శన్, ఉప్పల ముత్యాలు, చెక్క వెంకటేష్, బచ్చనగోని గాలయ్య, కుసుమని హరిచంద్ర, ఏశాల అశోక్, పల్లె శేఖర్ రెడ్డి, పెరబోయిన మహేందర్, చిగుర్ల లింగం, కురిమిద్ద శ్రీనివాస్ లను ఎన్నుకోవడం జరిగిందని ఈ మహాసభల్లో

మిగతా 8లో



## అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు

### అశ్వారావుపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట జూలై 30 (జనంసాక్షి):** అశ్వరావు పేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ అశ్వారావు పేట మండలంలో విస్తృత పర్యటన చేశారు. ముందుగా మామిళ్ళవారిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల ఆర్థిక చేయూతతో ఏర్పాటుచేసిన పాఠశాల గ్రంథాలయాన్ని ప్రారంభించి ఉపాధ్యాయులను అభినందించారు.స్థానిక గ్రామస్తులను విద్యావంతులను ఉద్యోగులను ఎమ్మెల్యే ప్రతిష్టాత్మకంగా విద్యాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన నేను సైతం విద్యాభివృద్ధికి చేయూత కార్యక్రమంలో భాగస్వామ్యమై వారి వారి సొంత గ్రామాలలో ఉన్న పాఠశాలల అభివృద్ధి విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేసే కార్యక్రమాలకు చేయూత నివ్వాలన్నారు. అనంతరం కొండతోగు మారుమూల గిరిజన గ్రామాన్ని సందర్శించి నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్, డిడి మణమ్మ,ఎంపీడీవో అప్పారావు,ఎంఈఓ ప్రసాద్ రావు ఉన్నత అధికారులతో కలిసి ప్రారంభించారు. మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు ఆకాంక్ష మేళ వోకల్ ఫర్ లోకల్ ఆకాంక్షిత జిల్లా కార్యక్రమం స్వయం సహాయక సంఘం మహిళలచే తయారు చేయబడిన ఉత్పత్తుల ప్రదర్శన

మిగతా 2లో

## కాంగ్రెస్ హయంలోనే రైతాంగానికి

# సమృద్ధిగా సాగు జలాలు



- ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు కట్టించే బాధ్యత నాది
- చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తా
- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జులై 30 (జనంసాక్షి)** డిండి రిజర్వాయర్ నుండి ఆయకట్టుకు సాగునీరు బుధవారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ రైతులతో కలిసి విడుదల చేశారు.డిండి మండల కేంద్రంలోని వి ఏ ఆర్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డులను అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు.అనంతరం డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, మోడల్ స్కూల్ మరియు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు పంపిణీ చేసి, కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలోనే ఒక రికార్డు అని అన్నారు.ఒక దేవరకొండ నియోజకవర్గం లోనే కొత్తగా 11736 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేశామని అన్నారు.ప్రతి సెంటు గుంటకు సాగునీరు అందిస్తామని,చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులు సమన్వయంతో వ్యవహరిస్తూ సాగు నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# బీహార్ లో జర్నలిస్టులకు నెలకు రూ.15వేల పెన్షన్ ప్రకటించడం హర్షనీయం

○తెలంగాణ ప్రభుత్వం కూడా నిర్ణయం తీసుకోవాలి ○టీఎస్ జెపి రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఆ రాష్ట్రంలో జర్నలిస్టులకు నెలకు రూ.15వేల పెన్షన్ ప్రకటించడం హర్షనీయమని, ఇది అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు ఆదర్శనీయమని తెలంగాణ ప్రభుత్వం వెనువెంటనే ఈ నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కందుకూరి యాదగిరి కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీహార్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అన్ని రాష్ట్రాలలో ప్రతి పౌరుడు స్వాగతించదగిందని అన్నారు. బీహార్ రాష్ట్రంలో ఆ గవర్నమెంట్ కు సాధ్యమైన ప్రక్రియ తెలంగాణ ప్రభుత్వానికి ఎందుకు సాధ్యపడట్లేదని ప్రశ్నించారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై తాము ఒత్తిడి తేవడానికి కార్యచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. యూనియన్లకు అతీతంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్ తమ అసోసియేషన్ ద్వారా నిర్వహించబోయే ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఏ అసోసియేషన్, ఏ యూనియన్ అయిన సరే ఈ డిమాండ్లతో కూడిన ఉద్యమాన్ని చేపట్టిన తాము తప్పనిసరిగా పాల్గొంటామని వివరించారు. జర్నలిస్టుల పట్ల ఔదార్యంతో ఆ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఆ రాష్ట్రంలో జర్నలిస్టులందరూ వారి కుటుంబాలు ఎంతో ఆనందంగా ఉన్నాయని, అలాంటి పరిస్థితులు తెలంగాణ రాష్ట్రంలో మీడియా రంగంలో కొనసాగుతున్న ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఇక్కడి ప్రభుత్వం అందించాలని ప్రతి జర్నలిస్టు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు పాత్ర ఎంతో కీలకమైందని, ముఖ్యంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ప్రధాన పాత్ర పోషించింది మీడియా అని గుర్తించాలన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని, కేంద్ర మంత్రులను కలుస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి జర్నలిస్టు సంక్షేమమే తమ అసోసియేషన్ ధ్యేయమని అన్నారు. తాము అసోసియేషన్ ఏర్పాటు చేసిన నాటి నుండి చేస్తున్న అన్ని డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేస్తూ అర్ధాకలితో కొనసాగుతున్న ఎంతోమంది జర్నలిస్టులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు, జిల్లా అధ్యక్షులు గుంటి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు దుస్సా చంద్రశేఖర్, సూర్యాపేట నియోజకవర్గం కోశాధికారి చందుపట్ల శ్రీకాంత్,పట్టణ ఉపాధ్యక్షులు బచ్చలకూరి వెంకన్న, చివ్వెంల మండల అధ్యక్షుడు కుంచం రాంబాబు, సూర్యాపేట పట్టణ సహాయ కార్యదర్శి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**అశ్వారావుపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె**

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ క్యాంపు కార్యాలయం నందు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల హక్కు పట్టాలను లబ్ధిదారులకు అందించారు. శ్రీ శ్రీ కళ్యాణ మండపం నందు కలకోటి వారి నిత్యయ తాంబూలాల వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పేరాయిగూడెం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన నార్లపాటి సూరిబాబు భౌతిక కాయాన్ని సందర్శించి ఘననివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు,జూపల్లి రమేష్,సుంకవల్లి వీరభద్ర రావు,సూరనేని ఫణి,వేల్పుల సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా బచ్చనగోని గాలయ్య ఏకగ్రీవంగా ఎన్నిక



**సంస్థాన్ నారాయణపురం. జులై 30 ( జనంసాక్షి) :** సిపిఐ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యునిగా బచ్చనగోని గాలయ్య రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఐ పార్టీ జిల్లా నాలుగవ మహాసభలో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా గాలయ్య బుధవారం విలేకరులకు విడుదల చేసిన ఓ ప్రకటనలో మాట్లాడుతూ... జిల్లాలో సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిచేలా పనిచేస్తానని వెల్లడించారు. తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## తిరుపతమ్మతల్లిని దర్శించుకున్న జి ఎస్ రెడ్డి


**బెస్ట్ వాయిస్ వేములపల్లి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంనందమూరి తారక రామారావు కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలులోప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ తిరుపతమ్మ తల్లి దేవాలయాన్ని బుధవారం నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గడ్డం స్పూరధర్ రెడ్డి సందర్శించారు. అనంతరం తిరుపతమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండి రైతుల ముఖాలలో సంతోషం తీసుకుని రావాలని తిరుపతమ్మ తల్లిని కోరుకున్నట్లు అయన తెలిపారు. అనంతరం భారీ నీటి ప్రవాహంతో పరవళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మను సందర్శించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అమనగల్లు గ్రామపంచాయతీమాజీసర్పంచ్ పేరాల కృపాకర్ రావు, భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు పోనుగోటి చొక్కా రావు, శెట్టిపాలెం గ్రామ పంచా యతీ మాజీ సర్పంచ్ ఇరుగు వెంకటయ్య, సహకార సంఘం డైరెక్టర్ పళ్ళ బిక్షం తదితరులు పాల్గొన్నారు.



**జనం సాక్షి ఎఫెక్ట్**

# రంగు పడింది

## పత్రిక శబ్దానికి ప్రభావం




**చందంపేట జూలై 30 జనంసాక్షి**

అధికారుల నిర్లక్ష్యంతో నీరుగాలిపోతున్న సమాచార హక్కు చట్టం అనే శీర్షిక జనం సాక్షి ప్రచురించిన విషయం తెలిసిందే. బుధవారం. ఆయా ప్రభుత్వ కార్యాలయాల సిబ్బందితో సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేశారు.

### అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారిపోతున్న సమాచార హక్కు చట్టం

- ప్రభుత్వ కార్యాలయాలో కనిపించని బోర్డు
- మండలంలో కొన్ని ప్రదాన కార్యాలయాలో సమాచార హక్కు చట్టం బోర్డు లేవీ
- చెత్తలో పడి ఉన్నా తహశీల్దార్ కార్యాలయం బోర్డు




చందంపేట, జూలై 29 (జనం సాక్షి) : చందంపేట మండలాల్లోని ప్రభుత్వ ప్రధాన కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం అధికారులకు సంబంధించిన సమాచారం లేకుండా పోతున్నది. ఒకవేళ ఉన్నా పాత అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు ఉంటున్నాయి. అధికారులు మారినా.. బోర్డులను మార్చడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రభుత్వ సంస్థల్లో పారదర్శకతను, ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంచడమే ఉద్దేశంగా సమాచార హక్కు చట్టం. అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారిపోతుంది. కార్యాలయాల్లో బదిలీ అయిన అధికారుల పేర్లు, మరికొన్ని కార్యాలయాల్లో అధికార పేర్లు లేకుండానే బోర్డులు దర్శనమిస్తున్నాయి. సమాచారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తే ఎవరికి దరఖాస్తు అందజేయాల్లో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. స.హ హక్కు చట్టం ప్రకారం అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో బోర్డులు ఏర్పాటు చేసి దానిపై సమాచార అధికారి, సహాయ సమాచార అధికారి, అప్పిలేట్ అధికారి పేర్లు, ఫోన్ నెంబర్లు రాయించి ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలి. కానీ కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నిర్లక్ష్యంతో చందంపేట మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స.హా చట్టం బోర్డులేవి కనిపించడం లేదు కనిపించిన కార్యాలయాల్లో బదిలీ అయిన అధికారుల పేర్లు, మరికొన్ని కార్యాలయాల్లో అధికార పేర్లు లేకుండానే బోర్డులు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే తహసీల్ కార్యాలయంలో స.హచట్టం బోర్డు ఉన్నా చెత్త లో పడేశారు. అందులో కూడా బదిలీ అయిన అదికారుల పేర్లు కనిపిస్తున్నాయి. ఎవరికి దరఖాస్తు చేయాలో తెలియక దరఖాస్తుదారులకు ఇబ్బందిగా మారిందని మండలంలో ఆరోపణలు వస్తున్నాయి. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అప్పీల్ స్వీకరించే అదికారి ఉద్యోగ విరమణ పొందిన అదికారి పేర్లు ఉంటున్నాయి. ప్రాథమిక పశువు వైద్య కేంద్రంలో అధికారుల పేర్లు లేకుండానే బోర్డు కనిపిస్తుంది. కానీ మండల అధికార యంత్రాంగం మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తూ సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేయడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులు స.హ. చట్టం బోర్డులు ఏర్పాటు చేసి సామాన్యులను చైతన్యవంతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

జనంసాక్షి 30 Jul 2025 - Page 8 https://epaper.janamsakshi.org/clip/374803



## దేవరకొండ మున్సిపాలిటీని సందర్శించిన సీడీఎంఏ జేడీ

**దేవరకొండ, జులై, 30 (జనంసాక్షి)** దేవరకొండ మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా సి.డి.ఎం.ఏ. జాయింట్ డైరెక్టర్ బి. శ్రీనివాస్ బుధవారం మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి,ఖిల్లా పార్కులో సిబ్బంది తో కలిసి మొక్కలు నాటారు. 2024-25 సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షన్ లో రాష్ట్రంలో 21 వ ర్యాంకు సాధించినందుకు, సానిటేషన్ గురించి సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం డంపింగ్ యార్డును సందర్శించి, మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్లో చేపడుతున్న పలు కార్యక్రమాలను కమిషనర్ జేడీకి వివరించారు.అదేవిధంగా సకాలంలో భువన్ సర్వే పూర్తి చేసి పట్టణంలోని అన్ని వ్యాపార వాణిజ్య సముదాయాలకు వృత్తి వ్యాపార లైసెన్సు జారీ చేయాలని, వనమహోత్సవంలో భాగంగా ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేయాలని, మెప్మా మహిళా మరియు వీధి విక్రయ దారుల సంఘాలను ఏర్పాటు, బ్యాంక్ లింకేజీ ద్వారా మహిళలను బలోపేతం చేయాలని ఆదేశించారు. ఇట్టి సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్, అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్. రాజు, సానిటరి ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్, మేనేజర్ రాకేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్కు నాయక్, మెప్మా టి.ఎం.సి. జగమంతు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# గూడు లేని ఎందరో నిరుపేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి

**ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించిన కార్పొరేటర్ శ్రీమతి కన్నం వైష్ణవి**

**ఖమ్మం ,జులై 30 (జనంసాక్షి)**

46వ డివిజన్ లోని ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ  ఇళ్లకు వెళ్లి అందించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం 46వ  డివిజన్ పరిధిలోని 16 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారని, దాని ప్రకారం సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజకమైన పరిపాలన కొనసాగిస్తూ పేద ప్రజల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని, అందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని,  గూడు లేని ఎందరో నిరుపేదలకు ఈ పథకం ద్వారా లబ్ధిచేకూరుతుందని ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారికి కూడా అతి త్వరలో అందిస్తామని ఆమె  తెలిపారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, ఓబీసీ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్,   ఆఫీసర్ ఉపేందర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన మాజీ జెడ్పీటిసి లక్కినేని రఘు







**కల్లూరు జులై 30(జనంసాక్షి)**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల కాలంలో అనారోగ్యనికి గురైన బాధిత కుటుంబాలను మాజీ జెడ్పిటిసిలు లక్కినేని రఘు, మేకల కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు., కల్లూరు శాంతినగర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఖమ్మంపాటి నాగేశ్వరావు ఇటీవల క్రింద జారిపడి వెన్నుముకకు ఆపరేషన్ చేపించుకొని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందించి, ధైర్యం చెప్పారు.అదేవిధంగా కల్లూరు ఏకలవ్య నగర్ కు చెందిన బాలసాని. యశ్వంత్(5) అనా రోగ్యం తో ఇటీవల మృతి చెందడంతో బాబు చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందించారు.చిన్న కోతమిల్లు ఏరియాకు చెందిన రామడుగు రామాచారి ఇటీవల మోకాలు కు ఆపరేషన్ చేపించుకోగా ఆయనను పరామర్శించి, ధైర్యం చెప్పి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సినీ ఫక్కిలో చోరీ..

## బైక్ డిక్కీ నుంచి ఒక లక్ష 93 వేలు అపహరణ

**కొండమల్లేపల్లి, జులై 30 (జనంసాక్షి):**

కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని సాగర్ రోడ్డు జేబీ కాలనీలో నాగార్జున గ్రామర్ హైస్కూల్ లో బుధవారం ఓ వ్యక్తి ద్విచక్ర వాహనం డిక్కీ నుండి నగదు చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ మండలానికి చెందిన ముదిగొండ రాము తన ద్విచక్ర వాహనంపై నాగార్జున గ్రామర్ హైస్కూల్ లో తన మిత్రుడిని కలవడం కోసం పాఠశాల లోపలికి వెళ్లి తన ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి తన మిత్రుడితో మాట్లాడి రావడానికి వెళ్లగా ఈ సమయంలో గుర్తుతెలియని ఓ వ్యక్తి ఆ ద్విచక్ర వాహనంలో ఉన్న ఒక లక్ష 93  వేల రూపాయలను దొంగిలించడం జరిగిందని ఈ విషయంపై బాధితుడు ముదిగొండ రాము స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ అజ్మీరా రమేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత

**చౌటుప్పల్ , జూలై 30 (జనం సాక్షి ) :**



పట్టణ కేంద్రంలోని వలిగొండ ఎక్స్ రోడ్ వద్ద బుధవారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అక్రమంగా బొలెరో వాహనంలో 9 గోవులను కోదాడ సంత నుండి కొనుగోలు చేసి, హైదరాబాద్ లోని బహదూర్‌పూర్ కు తరలిస్తుండగా పట్టుకున్నారు. కోదాడకు చెందిన డ్రైవర్ సత్తు సందీప్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ట్రాక్టర్ యువకుడు మృతి

**కొండమల్లేపల్లి, జులై 30 (జనంసాక్షి):**



కొండమల్లేపలి మండల పరిధిలో బాపూజీ నగర్ వద్ద బుధవారం ట్రాక్టర్ ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి చెందిన దమ్మోజు ఆంజనేయ చారి (37) కొండమల్లేపల్లి పట్టణంలోని తమ బంధువుల ఇంటికి వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో కొలుముంతల్ పహాడ్ గ్రామ పంచాయతీలోని బాపూజీ నగర్ వద్ద 167 జాతీయ రహదారిపై యూటర్న్ వద్ద ట్రాక్టర్ అకస్మాత్తుగా ద్విచక్ర వాహనదారుడిని ఢీకొట్టడంతో ఆంజనేయ చారి అక్కడికక్కడే మృతి చెందాడు. యువకుడి మృతదేహాన్ని 108 వాహనంలో పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి అక్క ఈశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కొరకు ఉద్యమించాలి

**జన సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

బీసీలకు 42శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించేలా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని మహావీర్ ఫుడ్ కోర్ట్ మినీ ఫంక్షన్ హాల్ లో జన సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ల జనార్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా కులగణనతో పాటు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ తీర్మానించడం హర్షనీయమని తెలిపారు.ఈ రిజర్వేషన్లలో ముస్లింలకు 10 శాతం వర్తిస్తాయని బీజేపీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ బిల్లును



ఆమోదించకుండా అడ్డుకోవడం సరికాదన్నారు.మండల్ కమిషన్ కల్పించిన ఓబీసీలకు ఇరవై ఏడు శాతం రిజర్వేషన్లు కూడా పూర్తిగా అమలు కాకుండా నాటి నుంచి నేటి వరకు పాలకులు అడ్డుకోవడం శోచనీయమని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో కూడా బీసీలకు అన్యాయం జరిగిందని తెలిపారు.తమిళనాడు రాష్ట్ర తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కూడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా కానీ బీసీల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. రిజర్వేషన్ల బిల్లు తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి అమలయ్యేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా అఖిలపక్షం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని వక్తలు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా ఢిల్లీలో ధర్నా చేయాలని నిర్ణయించడం పట్ల వక్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మట్టిపల్లి సైదులు, బహుజన మహాసభ నాయకులు వెంకట్, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు సైదులు, జై భారత్ రాష్ట్ర నాయకులు గుండు వెంకన్న, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్, తెలంగాణ విద్యార్థి వేదిక రాష్ట్ర నాయకులు సందీప్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొల్లెద్దు వినయ్, బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు భద్రబోయిన సైదులు, యాదవ రాజ్యాధికార సాధన సమితి నాయకులు బడుగుల నాగార్జున్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కోల కరుణాకర్, జన సమితి విద్యార్థి సంఘం నాయకులు బొమ్మగాని వినయ్, జన సేవా సమితి నాయకులు మల్లేష్, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# జూలురి సుశీలమ్మ ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి..



**చింతపల్లి, జులై 30 (జనంసాక్షి)**

చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన జూలురి శ్రీధర్ మాతృమూర్తి జూలురి సుశీలమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొని ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.ఆయన వెంట తీదేడు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి, ఉలుపాల పురుషోత్తం రెడ్డి,సిమర్ల శ్రీను యాదవ్,మర్రు శ్రీనివాసరావు,జెల్లా వెంకటేశ్వర్లు,వీరమల్ల జగదీష్,ఉడుత శంకరయ్య,వలమోని వెంకటయ్య,సందె దేవయ్య,గ్రామ పెద్దలు మోర కిరణ్,దాసరి మల్లయ్య,నేలపట్ల అంజయ్య, తదితరులున్నారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

## ఖమ్మం జిల్లాలో బోనకల్ చరిత్రను తిరగరాయాలి

## ప్రతి ఒక్కరికి పార్టీలో ప్రాధాన్యత నివ్వాలి, అంతా కలిసికట్టుగా పనిచేయాలి

## మల్లు నందిని విక్రమార్క




బోనకల్, జూలై 30 (జనంసాక్షి):

బోనకల్ మండలం జానకిపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మల్లునందిని విక్రమార్క మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ దొరల పాలనకు 18 నెలల కాంగ్రెస్ ప్రజాపాలనకు జరుగుతున్న పోరు ఇది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం ఇది మహిళా ప్రభుత్వం మహిళల కలలను నిజం చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. భట్టి విక్రమార్కని మధిర నియోజకవర్గం బోనకల్ మండలంలో ప్రజలు మంచి మెజారిటీతో గెలిపించారు . మండలంలో అన్ని గ్రామపంచాయతీలను ఏకగ్రీవం చేసే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పైన ఉంది. 18 నెలలుగా 300 కోట్లు నిధులు మండలానికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీసుకొచ్చారు. ఈ అభివృద్ధి అంతా గ్రామాల్లో ప్రజలకు కార్యకర్తలే తెలియజేయాలి. అనేక గ్రామాలకు సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు మంజూరు చేయించారు. త్వరలో నూతన పెన్షన్లు మంజూరు చేయబోతున్నాం. టిఆర్ఎస్ ప్రభుత్వము 10 సంవత్సరాలలో 7 లక్షల కోట్లు అప్పు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో భట్టి విక్రమార్క ఒడిగడుగులను ఎదుర్కొంటూ ఆర్థిక మంత్రిగా విజయం సాధిస్తున్నారు. ఆర్థిక మంత్రిగా భట్టి విక్రమార్క రాష్ట్ర అప్పులను తీర్చుకుంటూ, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నారు. భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ మంత్రిగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఒకటవ తారీఖునే జీతాలను చెల్లిస్తున్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణము, రేషన్ బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. భట్టి విక్రమార్క అమెరికాలో స్కూల్స్ కంటే అన్ని విధాల మెరుగైన సౌకర్యాలతో ఇంటర్నేషనల్ స్కూల్స్ మన నియోజకవర్గంలో నిర్మిస్తున్నారు. నూటికి నూరు శాతం మండలంలో సర్పంచులను గెలిపించుకునే బాధ్యత మన అందరిపైనా ఉన్నది. మండల కమిటీ సహకారంతో అన్ని గ్రామ పంచాయతీలను ఎగగ్రీవం చేసుకునే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు పైనే ఉంది. ఇతర పార్టీల నుండి వచ్చిన వారిని కూడా కలుపుకుంటూ అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పిసిసి జనరల్ సెక్రెటరీ నూతి సత్యనారాయణ , మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మాజీ జెడ్పిటిసి సుధీర్ బాబు ,ఆత్మ కమిటీ చైర్మన్ రామకోటేశ్వరరావు , కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, పిల్లలమరి నాగేశ్వరరావు ,మండల కమిటీ తో పాటు క్లస్టర్ ఇంచార్జీలు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామస్థాయిలో ఉన్న బూత్ కోఆర్డినేటర్స్ అన్ని శాఖల అధ్యక్షులు, గ్రామ ముఖ్య నాయకులు , పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కనీస వేతనం అమలు చేయాలి

కోదాడ, జులై 30 (జనం సాక్షి):

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఐదు సంవత్సరాలు సర్వీసు దాటినవారిని పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మిట్టగనుపుల ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కోదాడ పట్టణం సిఐటియు కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం సమావేశం యూనియన్ అధ్యక్షులు కొమ్ము నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొన్ని సంవత్సరాలుగా 142 మున్సిపాలిటీలలో వివిధ కేటగిరీలో పనిచేస్తున్న 64000 మంది మున్సిపల్ కార్మికులను వెట్టి చాకిరి చేయించుకుంటూ నేటికీ కనీస వేతనాలు అమలు చేయక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రెండవ పిఆర్సికి సిద్ధమవుతున నేపథ్యంలో రెండో పి ఆర్ సి లో మినిమం బేసిక్ 26 వేల రూపాయలు కార్మికులకు తక్షణమే అమలు చేయాలని వారన్నారు ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, 60 సంవత్సరాలు పైబడిన కార్మికుల స్థానంలో, మరణించిన కార్మికుల స్థానంలో, వారి కుటుంబ సభ్యులకు పని కల్పిం చి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాగమణి, లింగమ్మ, దవనం మంగమ్మ, దేవిక ప్రసాద్, బెనర్జీ, బ్రహ్మం , కాంతమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ

## ✧రైతులకు అందుబాటులో యూరియా

## ✧జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య



**బోనకల్ ,జూలై 30 (జనంసాక్షి):** బోనకల్ మండల పరిధిలో వివిధ ఎరువుల దుకాణాలను మరియు సహకార సంఘాలను జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య, సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ చంద్ర తనిఖీ చేయడం జరిగింది. మండల పరిధిలో ఎరువుల దుకాణాలలో మరియు సహకార సంఘాలలో సరిపడ యూరియా నిల్వలు అందుబాటులో ఉందని రైతులెవరూ యూరియా కోసం ఆందోళన పడవద్దని తెలియజేయడం జరిగింది. ఎరువుల డీలర్ల స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్, బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని మరియు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని డీలర్లకు తెలియజేయడం జరిగింది. డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అలానే ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అదే విధంగా జిల్లా వ్యవసాయ అధికారి గారు మండలంలోని పత్తి పంటలను పరిశీలించారు. పత్తి లో రసం పీల్చే పురుగుల నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.5 మిలీ లీటర్ నీటికి కలిపి పిచికారి. చేసుకోవాలి. వర్షపు నీరు నిలబడిన చోట సూక్ష్మధాతు లోపం వచ్చే అవకాశం ఉంది కాబట్టి 10 గ్రాములు యూరియా లేదా 19:19:19 లేదా 13:0:45 లీటర్ నీటిలో కలుపుకొని వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి అని తెలియజేశారు. పెసర పంటను పరిశీలించి పొగాకు లద్దె పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మిలీ/లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అని తెలిపారు. అదేవిధంగా రైతులందరూ నానో(ద్రవ) యూరియా వాడటం ద్వారా పంట ఉత్పత్తి మరియు ఉత్పాదకత పెరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ హుస్సేన్ సాహెబ్, సహకార సంఘం సెక్రటరీలు మరియు రైతులు పాల్గొన్నారు.

# నేడు కొండమల్లేపల్లి మండలంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పర్యటన

## తహసిల్దార్ నరేందర్



**కొండమల్లేపల్లి, జులై 30 (జనంసాక్షి):** అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వ పథకాలన్నీ మరింత మెరుగ్గా ప్రజలకు చేరుతాయని కొండమల్లేపల్లి తహసిల్దార్ నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నేడు గురువారం మండల కేంద్రంలోని సాయి కృప ఫంక్షన్ హాల్ లో కొత్తగా మంజూరైన 415 రేషన్ కార్డులు లబ్ధిదారులకు ఎమ్మెల్యే బాలు నాయక్, ఆర్డిఓ రమణారెడ్డి చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు. చాలా ఏళ్ల తర్వాత నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు చేరడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అర్హులైన వారందరికీ నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తుందని అన్నారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి లబ్ధిదారులందరూ హాజరై నూతన రేషన్ కార్డులను స్వీకరించాలన్నారు. మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు పాల్గొని ఎమ్మెల్యే బాలు నాయక్ అధికారిక పర్యటన విజయవంతం చేయాలని తహసిల్దార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## మండల పార్టీ ఉపాధ్యక్షుడు కాలే సామేలు

**మునగాల, జూలై 30(జనంసాక్షి):**

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల పార్టీ ఉపాధ్యక్షుడు, ఆర్9 లిఫ్ట్ చైర్మన్ కాలే సామేలు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని కృష్ణానగర్ గ్రామ పరిధిలోని ఆర్9 ఎత్తిపోతల పథకానికి స్థానిక రైతులతో కలిసి మొదటి దశ సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ముందస్తుగా ఎత్తిపోతల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మోటార్లు ఆన్ చేసి సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా సామేలు మాట్లాడుతూ%ొ% జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో రైతుల సాగుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నీటిని అందిస్తామని తెలిపారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా మండలంలోని కృష్ణానగర్, బరాఖాత్ గూడెం, ముకుందాపురం, నడిగూడెం మండలం రామాపురం గ్రామాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు సకాలంలో సాగునీరు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బేతం రామిరెడ్డి, లక్ష్మారెడ్డి, బూతుకూరు వెంకట్ రెడ్డి, దేవరం శ్రీనివాస్ రెడ్డి, బొంతు విజయ్, కోటిరెడ్డి, సక్రు నాయక్, హనుమారెడ్డి, గురువయ్య పలువురు రైతులు పాల్గొన్నారు.

# సామాజిక సేవా దృక్పథంతో జెఎస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం



**కల్లూరు జూలై 30 (జనంసాక్షి)**
సామాజిక సేవా దృక్పథకం కలిగిన జేఎస్ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు జాస్తి శ్రీనివాసరావు సమాజంలోని పేదలకు వృద్ధులకు, పారిశుద్ధ్య కార్మికులకు తన వంతు బాధ్యతగా ట్రస్ట్ ద్వారా సేవ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కల్లూరు మండల రిటైర్డ్ ఎంఈఓ కాకర్ల రంగారావు, కల్లూరు మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో జెఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులకు అంబేద్కర్ నగర్, కాలనీకి చెందిన నిరుపేద వృద్ధులు,మహిళలకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాకల్లూరు రిటైర్డ్ ఎంఈఓ కాకర్ల రంగారావు, మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు హాజరై దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు జాస్తి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో రిటైర్డ్ ఎంఈఓ కాకర్ల రంగారావు, నంది శెట్టి నాగేశ్వరరావు, ట్రస్ట్ నిర్వాకులు తదితరులు ప్రసంగించారు. తన పుట్టినరోజు సందర్భంగా జె ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా ప్రతి ఏడాది పేదలకు వృద్ధులకు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు పలు విధాలుగా సేవా కార్యక్రమాలు చేపడుతూ పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు జాస్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు. తన పుట్టినరోజు వేడుకలు నిరాడంబరంగా జరుపుకుంటూ పేదలకు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడమే తనకి ఇష్టమని అదే సంకల్పంతోప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్య అతిధులు మాట్లాడుతూ జే ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత దుస్తుల పంపిణీ ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయం అని నిర్వాహకులను అభినందించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు, బిల్ కలెక్టర్లకు, ఇతర సిబ్బందికి,అంబేద్కర్ నగర్లోని నిరుపేద వృద్ధ మహిళలకు, కప్పల బంధం లోని నిరుపేద వృద్ధులకు మొత్తంగా 200 మందికి సుమారు ఒక లక్ష 20వేల రూపాయల విలువ కలిగిన దుస్తులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఎన్ఎస్సి క్యాంపస్ ఆవరణలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల త్రాగునీటి సమస్య నివారణకు గాను 20 వేల రూపాయల విలువ కలిగిన ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమక్షంలో జాస్తి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు విందు భోజనం ఏర్పాటు చేసి వారితో కలిసి సామూహికంగా భోజనం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు జాస్తి శ్రీనివాసరావు కు పాఠశాల ఉపాధ్యాయులు. ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీటీసీ పోట్రు శ్రీనివాసరావు, ,పలువురు గ్రామస్తులు, మున్సిపాలిటీ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నూతన రేషన్ కార్డుల పంపిణీ..!

**హాజరు కానున్న దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్**



**పి.ఏ.పల్లి,జూలై 30(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండలం కోనమేకలవారి గూడెం నకు సమీపంలో ఉన్న వైష్ణవి ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో గురువారం దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ హాజరై పి.ఏ.పల్లి మరియు గుడిపల్లి మండలాలకు సంబంధించిన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమానికి నూతన రేషన్ కార్డు లబ్ధిదారులు హాజరై తమ నూతన రేషన్ కార్డులను తీసుకోవాలని కోరారు.

## నూతన ఆహార భద్రత కార్డులను పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే

**దేవరకొండ, జులై 30 (జనంసాక్షి)**
దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆహార భద్రత కార్డులను సంబంధిత అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి బుధవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బ్రహ్మాండంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేపట్టామని,గత పదేళ్ల పాలనలో ప్రజలకు బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కొత్తగా 5 లక్షల ,60,000 వేల కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. 26 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులలో చేర్చడంతో పాటు దేశంలో ఎక్కడ లేని విధంగా రేషన్ పై సన్న బియ్యం ఇస్తున్నామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తారని,గత నిరంకుశ ప్రభుత్వాన్ని పడగొట్టి, ప్రజాపాలనా తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదని అన్నారు. త్వరలో జరిగే లోకల్ బాడిలో భారీ మెజార్టీతో గెలవబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓఎస్. రమణ రెడ్డి, ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు,మాజీ జెడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, మహిళలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చెట్ల పెంపకాన్ని ఒక ప్రజా ఉద్యమంగా మార్చాలి

**ఎంకెఆర్ ఆటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమం**



**భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన జీవన వాతావరణం అందించాలంటే మొక్కల సంరక్షణ బాధ్యతను ఈ తరం భుజానా వేయాల్సిందే**

**డాక్టర్ రమావత్ రవి, ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ ప్రిన్సిపల్**

**దేవరకొండ, జులై 30 (జనంసాక్షి)**
వృక్షో రక్షితి రక్షితః అనే నినాదంతో ప్రతి ఒక్కరు మొక్కలను నాటే బాధ్యతను తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కను నాటి దాన్ని పెంచాలన్న సంకల్పంతో ముందుకు సాగాలని దేవరకొండ ఎం.కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆటానమస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి సూచించారు. బుధవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్ 1%ఌ% 2 ఆధ్వర్యంలో అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థిని విద్యార్థుల బృందాలతో కలిసి వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాశాలలో ఎన్ఎస్ ఎస్, ఓఎస్ఎస్, వాలంటీర్లు మొక్కలు నాటారు. వన్య సంరక్షణ, పర్యావరణ సంరక్షణ పై కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి.కోటయ్య,డాక్టర్. కె పృథు, లింగమయ్య, డాక్టర్ వి .మకట్లాల్,అరీఫా, జి లింగారెడ్డి, డాక్టర్ .ఎం. ప్రభాకర్, డాక్టర్ కే.రేణుక, సురేష్, వెంకటేష్, నాగరాజు,జగపతిబాబు,హనుమ, శ్రీను నర్మదా, , జగపతిబాబు, కమల, శివ,వెంకట్ రెడ్డి,మధు నాయక్ తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.



## మద్యం షాపుకు ఆమోదం

**గుండాల, జూలై 30 (జనంసాక్షి)**
గుండాల మండల కేంద్రంలో మద్యం షాపుకు పీసా గ్రామసభలో స్థానికులు చేతులెత్తి ఆమోదం తెలిపారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో మద్యం షాపు కావాలా.. వద్దా.. అనే అంశంపై పిసా గ్రామసభ నిర్వహించారు. మద్యం షాప్ పరిధిలో బెల్ట్ షాపులను రద్దు చేయాలని ,షాపులో అన్ని రకాల మద్యం అమ్మాలని, ఎంఆర్ పి రేటు ప్రకారం విక్రయించాలని అభిప్రాయాలు వ్యక్తపరిచారు. అనంతరం మద్యం షాపు కావాలని కొంతమంది ,వద్దని మరి కొంతమంది చేతులెత్తారు. ఎక్కువ శాతం మద్యం కావాలని ఆమోదం తెలపడంతో తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బాలరాజు ,కార్యదర్శి శ్యాంసుందర్, పిసా కమిటీ సభ్యులు గోవింద నరసింహ రావు ,నాగరాజు అనిల్ పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**ఎస్సై పసుపులేటి మధు**



**గుర్రంపోడు: జూలై 30 (జనంసాక్షి)**
యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, పిల్లలు చెడు వ్యసనాలకు పాల్పడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని గుర్రంపోడు మండల ఎస్సై పసుపులేటి మధు, బుధవారం ఒక పత్రిక ప్రకటనలో మండల ప్రజలకు సూచించారు. యువత సరైన దారిలో నడిచేలా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని, వారు ఏం పనులు చేస్తున్నారో ఓ కంట కనిపెడుతుండాలని సూచించారు. ఖాళీగా తిరగడం వలన వారి ఆలోచనలు చెడు వ్యసనాలపై పడే అవకాశాలు ఉంటాయని, అటువంటి సమయంలో బాధ్యతను పెంచే ఆలోచనలపై దృష్టి మరల్చేలా చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత చెడు మార్గాల వైపు వెళ్లకూడదని అన్నారు. ముఖ్యంగా గంజాయి, మత్తు పదార్థాలు, డ్రగ్స్, ఆన్లైన్ గేమింగ్కు అలవాటు పడితే కుటుంబాలు వీధిన పడతాయని తెలిపారు. పిల్లలను నిరంతరం గమనిస్తూ ఉండటమే కాకుండా.. వారికి సాధ్యమైనంత వరకు ఫోన్ ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు.

## బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్



**మధిర, జులై 30 జనంసాక్షి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపులో స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు ఈ నెపాన్ని బిజెపి పై నెట్టి కాంగ్రెస్ బిజెపి డ్రామాలు ఆడుతు బీసీ ప్రజలను మోసం చేస్తున్నాయని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్లో చట్టం కాకుండా బీసీ రిజర్వేషన్ ఆమోదం పొందదు అని తెలిసి కూడా ఎన్నికల ముందు దొంగ హామీలు ఇచ్చి అసెంబ్లీలో బిల్లు పెట్టి రాష్ట్రపతికి పంపించి మరలా ఇక్కడ ఆర్డినెన్స్ పేరుతో దొంగ నాటకం ఆడారనీ, గవర్నర్ న్యాయ సలహాకు పంపడం ద్వారా కాంగ్రెస్ ఆడిన నాటకం బయటపడ్డది కాంగ్రెస్ పార్టీ బీసీ లకు రిజర్వేషన్ ఇవ్వటం లేదన్నారు.రాబోయే కాలంలో కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాటం జరుగుతుందని, దానికి నాందిగా ఆగస్టు 8వ తారీఖున కరీంనగర్లో భారీ బహిరంగ సభ ద్వారా మా పోరాటం ఉధృతం అవుతుందన్నారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ బిసి నాయకులు మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పార్టీ పట్టణ కార్యదర్శి అరిగ శ్రీనివాసరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ వై వి అప్పారావు, మాజీ సర్పంచులు మేడిశెట్టి నాగేశ్వరరావు, సవరం వెంకటేశ్వర్లు, చింతల కృష్ణ, బీసీ నాయకులు ముత్తవరపు ప్యారి, మునగా వీరబాబు, చీదిరాల రాంబాబు, లంకెమల్ల నాగేశ్వరరావు, నాగులవంచ రామారావు, మెట్టెల ప్రసాదు, కంచం గోపి, సంపసాల కొండ, ఆరుద్ర కొండలరావు, కోలా కొండ, శివ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## టీఎన్జీవోస్ ఇరిగేషన్ కమిటీ ఎన్నిక

**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ కార్యాలయం లో తెలంగాణ ఇరిగేషన్ నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినది. ఎన్నికల అధికారిగా టి.ఎన్.జి.ఓస్ ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ గారు వ్యవహరించారు. ఈ ఫోరం అధ్యక్షులుగా డి.రాజకుమార్, కార్యదర్శిగా జే. భరత్ రెడ్డి, కోశాధికారి గా సిహెచ్. లెనిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇరిగేషన్ శాఖ కి సంబంధించి దీర్ఘకాలిక సమస్యలు 317 సరిగా అమలు కాకపోవడం, స్థానికం గా పదోన్నతులలో అన్యాయం జరగడం వంటి సమస్యలు ఈ ఎన్నిక సందర్భంగా సభ్యులు ప్రస్తావించారు. నూతనం గా ఎన్నుకున్న కార్యవర్గాన్ని ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్ లు అభినందించారు. ఎన్నిక లో కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ నాగేశ్వర రావు, భీముడు, రవితేజ, గోవిందు, హరిప్రసాద్, శ్రీనివాసులు, కృష్ణ కుమారి, బీబ్సాహెబ్, రాము, శ్రీనివాస్రావు, రామకృష్ణ, వాసు, అబ్దుల్, యాకూబ్,మదార్ లు ఎన్నికయ్యారు.



### అంగరంగ వైభావంగా రాజీవ్ నగర్

## రేణుక ఎల్లమ్మ తల్లీ కళ్యాణం

**భూదాన్ పోచంపల్లి, జూలై 30 (జనం సాక్షి):** భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ, జమదగ్ని మహర్షి ల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు ఆలయాన్ని పచ్చటి తోరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలతో భక్తులు మొక్కలు తీర్చుకున్నారు. మహిళలు బోనం కుండలను అలంకరించి ర్యాలీగా అలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ది దొరల పాలన.. కాంగ్రెస్ది ప్రజాపాలన

### స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్దే విజయం : మల్లు నందిని



**మధిర, జూలై 30 జనంసాక్షి:** గత పదేళ్ల టిఆర్ఎస్ దొరల పాలనలో ప్రజలు విసుగు వేజారారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా పలనలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాటూరు పేటలో స్థానిక ఎన్నికల సన్నాహ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం ఇది మహిళా ప్రభుత్వం మహిళల కలలను నిజం చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. భట్టి విక్రమార్కని మధిర నియోజకవర్గ ప్రజలు మంచి మెజారిటీతో గెలిపించారని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీలను ఏకగ్రీవం చేసే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పైన ఉందన్నారు. 18 నెలలుగా ఎన్నో నిధులు నియోజకవర్గానికి తీసుకొచ్చారని, అభివృద్ధిరంతా ప్రజలకు కార్యకర్తలే తీసుకెళ్లాలని సూచించారు.వంగవీడు గ్రామంలో 600 కోట్లతో లిఫ్ట్ ప్రాజెక్టును నిర్మిస్తున్నారని, లిఫ్ట్ ఇరిగేషన్తో ఎర్రుపాలెం మండలం వరకు పంటలకు సాగునీరు అందుతుంది. ఈ ప్రాజెక్టుతో ప్రతి ఎకరాకు నీటి సౌకర్యం లభిస్తుంది అన్నారు.మధిర నియోజకవర్గం లో అనేక గ్రామాలకు సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు మంజూరు చేయించారు టిఆర్ఎస్ ప్రభుత్వము 10 సంవత్సరాలలో 7 లక్షల కోట్లు అప్పు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో భట్టి విక్రమార్క ఒడిగడుగులను ఎదుర్కొంటూ ఆర్థిక మంత్రిగా విజయం సాధిస్తున్నారు అన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణము, రేషన్ బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేని అన్నారు. ఆనంద స్థానిక ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచే విధంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓకేనా నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

### మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు హితవు



**మునగాల, జూలై 30(జనంసాక్షి):** మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల జాగ్రత్త వహించాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు హితవు పలికారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గత పదిహేను నెలల నుండి మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిత్యం 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ, విద్యార్థులకు గంజాయి మత్తు పదార్థాలవంటి వాటిపై అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ రూల్స్ ప్రమాదాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ మండల ప్రజల్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ కంటికి రెప్పలా కాపాడుతున్న మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ పై బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది వ్యక్తులు అనుచిత వ్యాఖ్యలు చేయటం దుర్మార్గమని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కాలే సామేల్, ఈదారావు, లంజపల్లి శ్రీను, తకెళ్ళపాటి సాయికుమార్, పాషా, పనస శంకర్, దొంగరి అప్పారావు, నాగరాజు, జిల్లేపల్లి వినయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత

**ఖమ్మం రూరల్, జూలై 30:(జనం సాక్షి)** ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం ఒక నిజమైన ప్రజానాయకుడి లక్షణమని మరోసారి చాటారు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఇటీవల పలు కారణాలతో మృతిచెందిన కుటుంబాలకు తోడుగా నిలుస్తూ బుధవారం జరిగిన కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని టెంపుల్ సిటీ, వరంగల్ క్రాస్ రోడ్డు, వెంకటగిరి, గుదిమళ్ళ, తెల్దారుపల్లి, మద్దులపల్లి, ఏదులాపురం, ముత్తగూడెం, నాయుడుపేట ప్రాంతాల నుంచి బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున అందించారు.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... “ప్రజా సమస్యలతో పాటు వారి వ్యక్తిగత దుఃఖసమయంలోనూ ప్రజలతో నిలబడటం పొంగులేటి ప్రత్యేకత అని, ఆయన ప్రేరణతో



పీఎస్ఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తమ్మినేని నవీన్, అంబటి సుబ్బారావు, భుజంగా రెడ్డి,అజ్మీరా అశోక్, కందుకూరి వెంకట నారాయణ, భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి, కళ్లెం శేషి రెడ్డి, రామిశెట్టి రమేష్ , వెంపటి వెంకన్న , కేశిరెడ్డి సురేందర్ రెడ్డి, అప్పలనేని తారక రామారావు, సుంకర రమేష్ , శివలింగం, కిరణ్, టెలికాం డైరెక్టర్ రంజిత్ నాయక్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ భద్రకాళి , చీకటి శ్రీనివాస్ రావు, దేవరకొండ రవి తదితరులు పాల్గొన్నారు.

## వెంకట బుచ్చి మరణం బాధాకరం:తమ్మినేని



**ఖమ్మం రూరల్, జూలై 30 (జనంసాక్షి):** మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన సీపీఎం సానుభూతిపరుడు వెంకట బుచ్చి గుండెపోటుతో అకాల మరణం చెందడం బాధాకరమని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు.మండలంలోని మద్దులపల్లి గ్రామంలో వెంకట బుచ్చి కుటుంబాన్ని బుధవారం తమ్మినేని పరామర్శించారు.ఈ సందర్భంగా వెంకట బుచ్చి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులు మనో ధైర్యంతో ఉండాలని పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఆనారోగ్యంతో బాధపడుతున్న పార్టీ సభ్యుడు కందుల రామస్వామి ఇంటికి వెళ్లి తమ్మినేని పరా మర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు . త్వరగా కోలుకోని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమ ంలో సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి, మద్దులపల్లి,తెల్దారుపల్లి గ్రామ శాఖ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలు నాయక్ పర్యటనను విజయవంతం చేయండి

### పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి



కొండమల్లేపల్లి, జూలై 30 (జనంసాక్షి): కొండమల్లేపల్లి మండలంలో నేడు గురువారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారిక పర్యటనను విజయవంతం చేయాలని పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో గల కొలుముంతలపహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో గల బాపూజీనగర్ లో నూతనంగా నిర్మించిన డ్రింకింగ్ వాటర్ పైప్లైన్ ను ప్రారంభిస్తారని, ఆతర్వాత మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో నూతనంగా నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలిస్తారని, ఆతర్వాత జె.బి కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం సాయి కృప ఫంక్షన్ హాల్ లో అధికారులు ఏర్పాట్లు చేసిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా పల్లె శేఖర్ రెడ్డి ఎన్నిక



చౌటుప్పల్ , జూలై 30 (జనంసాక్షి) : ఈనెల 29న వలిగొండ మండలంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జిల్లా 4 వ మహాసభలో జిల్లా కార్యవర్గ సభ్యులుగా కార్యవర్గ సభ్యునిగా పల్లె శేఖర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాకు అప్పగించిన బాధ్యతను పూర్తిగా నెరవేర్చుతూ, సిపిఐ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తాను తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్ల వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, గోదా శ్రీరాములు లకు శేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కమ్యూనిస్టులు కాదు.. మారాల్సింది మతోన్మాదులే

- బిజెపి కలలు కంటుంది
- రాంచందర్రావువి అవగాహన లేని మాటలు
- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



ఖమ్మం (జనంసాక్షి) మారాల్సింది కమ్యూనిస్టులు కాదని మతోన్మాదులేనని మతం పేరుతో దేశాన్ని అధోగతి పాలు చేస్తున్న -బిజెపి వైఖరిలో మార్పు రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. బిజెపి అధ్యక్షులు రాంచంద్రరావు అవగాహన లేకుండా మాట్లాడుతూ కలల ప్రపంచంలో ఊగుతున్నారని తెలంగాణలో బిజెపికి అధికారం రావడం కల్లా అని ఆయన స్పష్టం చేశారు. బుధవారం సిపిఐ జిల్లా సమితి పేరుతో ఒక ప్రకటన విడుదల చేశారు. కమ్యూనిస్టులు మారాలని రాంచంద్రరావు కోరుతున్నారని ఎందుకు మారాలని సురేష్ ప్రశ్నించారు. పేదల పక్షాన సంక్షేమం, హక్కుల కోసం ప్రజా ఉద్యమాలు - నిర్మిస్తున్నామని దేశ పరిరక్షణ కోసం కమ్యూనిస్టులుగా పోరాడుతున్నామని ఆయన తెలిపారు. పేదల పక్షాన ఉన్న కమ్యూనిస్టులు మారాలా లేక ఈ దేశ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెడుతున్న బిజెపి మారాలో తేల్చుకోవాలని ఆయన -సూచించారు. ఆర్థిక అంతరాలు పెంచి ఈ దేశాన్ని బిజెపి అస్థిరత వైపు తీసుకుపోతుందని మతం సాకుగా చూపి దేశ ప్రజలను విడదీస్తుందని ఆయన ఆరోపించారు. బిజెపి మారకపోతే ప్రజలే మారుస్తారని దేశ రాజకీయాలు ఎల్లకాలం ఒక రీతిగా ఉండవని దశాబ్దాలు ఏలిన వారు సైతం ప్రజా తీర్పుకు తల వంచక తప్పలేదన్నారు. కమ్యూనిస్టుల పట్ల కనీస అవగాహన లేని రాంచంద్రరావు ఏదేదో మాట్లాడుతున్నారని అది పోరాటాల పురిటిగడ్డ ఖమ్మం జిల్లా మాట్లాడే ముందు ఓసారి కమ్యూనిస్టుల పోరాటాలను, త్యాగాలను గుర్తు తెచ్చుకుంటే బాగుండేదని సురేష్ తెలిపారు. భారత దేశ సమాజంలోనే అత్యంత చైతన్యవంతమైన ప్రజలు తెలంగాణ ప్రజలని ఈ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టాలని బిజెపి కలలు కంటుందని అవి నెరవేరబోవని సురేష్ స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో వర్గాలుగా ఏర్పడి కొట్టుకుంటు న్నారని అంతర్గత విభేదాలను బిజెపి రాంచంద్రరావు -సరి చూసుకుంటే మంచిదని ఆయన హితవు పలికారు. దేశంలో మతం పేరుతో తెలంగాణలో ఆ పార్టీలోనే అంతర్గత కుల కొట్లాటలతో సతమతమవుతున్నారని ఇక తిరోగమనమే కానీ బిజెపికి పురోగమనం లేదని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో ఒక -సర్పంచ్, ఒక ఎంపిటిసి స్థానాన్ని కూడా గెలవలేని బిజెపి ఇక్కడ షో చేస్తుందని ఖమ్మం జిల్లా ప్రజలు ఈ రాజకీయాలకు పడిపోరని సురేష్ తెలిపారు. ఇప్పటికైనా బిజెపి కార్పొరేట్లను వదిలి మత రాజకీయాలు మాని ప్రజల పక్షాన ఆలోచన చేస్తే -మంచిదని ఆయన తెలిపారు.



## ఆగస్టు 10న బోనాల మహోత్సవం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని బేచిరాగ్ మాధారం ముత్యాలమ్మ దేవాలయ అడహక్ కమిటీని రద్దు చేస్తున్నట్లు ఆలయ శాశ్వత కమిటీ అధ్యక్షులు వల్దాస్ ఏడుకొండలు తెలిపారు.బుధవారం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 10న అమ్మవారి బోనాల మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బోనాల మహోత్సవాన్ని శాశ్వత కమిటీ ఆధ్వర్యంలోనే నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు ఎలాంటి విరాళాలు ఇవ్వవద్దని, ఎవరైనా విరాళాలు అడిగితే తమ దుష్టికి తీసుకురావాలని అన్నారు.ఆగస్టు 10న నిర్వహించే బోనాల మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ సమావేశంలో శాశ్వత కమిటీ సభ్యులు వల్దాస్ రాజీవ్, సలీమ్, షేక్ మహమ్మద్ పాల్గొన్నారు.

## రజబ్ అలీ నగర్‌ని సందర్శించిన మండల విద్యాశాఖ అధికారి



చంద్రుగొండ, జూలై 30 (జనంసాక్షి): అన్నపురెడ్డిపల్లి మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామ సమీపంలోని అడవుల మధ్య ఉన్న గొత్తికోయ ఆవాస గ్రామం రజబ్ అలీ నగర్‌ను మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ సందర్శించారు. ఈ కార్యక్రమం లో సెంటర్ ఫర్ ఫౌండేషన్ టీం సభ్యులు, సమగ్ర శిక్ష జిల్లా టెక్నికల్ టీం సభ్యుడు కార్తీక్, ఉపాధ్యాయులు కృష్ణ, బుచ్చయ్య పాల్గొన్నారు.రజబ్ అలీ నగర్ నుండి మహబూబ్‌నగర్ ప్రాథమిక పాఠశాలకు రోజూ 11 మంది గిరిజన విద్యార్థులు ప్రయాణిస్తారని, వారు నివసించే గ్రామం పాఠశాల నుండి మూడు కిలోమీటర్ల దూరంలో ఉందని విద్యాశాఖ అధికారి తెలిపారు. ఉపాధ్యాయులు కృష్ణ, బుచ్చయ్య ప్రతిరోజూ స్వయంగా విద్యార్థులను తీసుకొచ్చి, తరవాత పాఠశాల అనంతరం తిరిగి వారిని వారి ప్రాంతానికి తీసుకెళ్తున్నారని చెప్పారు. విద్యార్థుల విద్యాప్రయాణం కోసం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు చూపుతున్న నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. కృషి చేస్తూ విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్న కృష్ణ, బుచ్చయ్యలను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి వారి పిల్లలను తప్పకుండా పాఠశాలకు పంపాలని సూచించారు. వారికి రవాణా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గిరిజన బాలబాలికల్లో విద్యను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజబ్ అలీ నగర్ గ్రామస్తులు మేసా, చెన్న, గంగ పాల్గొన్నారు.

## ముక్త్యాల బ్రాంచ్ మేజర్ కాలువకు తక్షణమే సాగునీటిని విడుదల చేయాలి

### బిజెపి పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్



హుజూర్ నగర్, జులై 30 (జనంసాక్షి): ముక్త్యాల బ్రాంచ్ మేజర్ కెనాల్ ఆయకట్టు ప్రాంతానికి తక్షణమే సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ అన్నారు. అనంతరం ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. బుధవారం ఈ సందర్భంగా కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు ప్రాంతమైనటువంటి హుజూర్ నగర్ కు రబీ సీజన్ ప్రారంభమై సుమారుగా రెండు నెలలు గడుస్తున్నప్పటికీ కూడా కాలువ నీటిని విడుదల చేయకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. దీనివలన కొంతమంది రైతులు నార్లు పోయాల వద్దా అనే సందిగ్ధంలో పడిపోయారు. నార్లు పోసుకున్నటువంటి రైతులు ఎండిపోయి చాలా నష్టపోతున్నారన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి సొంత నియోజకవర్గానికి నీళ్లు విడుదల చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. ఈ ప్రాంతాన్ని దాటి ఖమ్మం జిల్లాకు మాత్రం అక్కడున్నటువంటి మంత్రులు నీటిని తీసుకువెళ్లడం దేనికి సంకేతం అని విమర్శించారు. గత వేసవి కాలం మొత్తం కూడా ఖాళీగా ఉండి ఇప్పుడు రైతులు పనులు ప్రారంభించే సమయంలో కాలువలు మరమ్మత్తుల పేరుతో సాగునీటి విడుదలను జాప్యం చేయడం తగదు అన్నారు. హడావుడిగా చేస్తున్నటువంటి కాలువ కాంక్రీట్ పనులు కూడా చాలా నాసిరికంగా ఉన్నాయని, తక్షణమే ఆ పనులను ఆపివేయాలని, నాసిరకమైన పనులు చేస్తూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్న కాంట్రాక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని వెంటనే సాగునీటిని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, ఉపాధ్యక్షుడు విజయ్, గుండా నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లిటిల్ ఛాంపియన్స్ పాఠశాలలలో ఘనంగా గ్రీన్ ప్లాంటేషన్ డే కార్యక్రమం






గుర్రంపోడు జూలై 30(జనంసాక్షి): గుర్రంపోడు మండల కేంద్రంలోని లిటిల్ చాంపియన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం గ్రీన్ ప్లాంటేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో వివిధ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని,ప్రకృతి మనకు ఎన్నో విలువైన వస్తువులను ఇస్తుందని మనం కూడా ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు కడారి స్వామి, బండారు ఉపేందర్,నవీన్,నరేష్, పిల్లి పరిమళ, చంద్రకళ, రమాదేవి, జిన్ని, సుబ్బి, జ్యోత్స్న,అఖిల, హసీనా,సోనాలి,జ్యోతి మరియు రొండి వెంకన్న,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఐఎన్టియుసి బలోపేతానికి కృషి చేయాలి

### ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్

**హుజూర్ నగర్, జులై 30 (జనంసాక్షి):**
ఐఎన్టియుసి బలోపేతానికి యూనియన్ నాయకులు కృషి చేయాలని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అన్నారు. బుధవారం ఆయన సమక్షంలో వారి నివాసంలో హుజూర్ నగర్ పట్టణ ఐఎన్టియుసి అనుబంధ పార్ బాయిల్డ్ రైస్ మిల్ల్ డ్రైవర్స్ యూనియన్ లో సిఐటియు పార్ బాయిల్డ్ రైస్ మిల్ల్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు బైరు బాలయ్యతో పాటు పలువురు చేరారు. ఈ సందర్భంగా నాగన్న గౌడ్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఐ ఎన్ టి యు సి నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. కార్మికుల శ్రేయస్సు కోసం మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్మికుల వెన్నంటే ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య, బ్లాక్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి, మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి, పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్, పార్ బాయిల్డ్ రైస్ మిల్ల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య, యూనియన్ ప్రధాన కార్యదర్శి మేకపోతుల వీరబాబు గౌడ్, యూనియన్ నాయకులు సోమగాని బాలక్రిష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలి

### జాతీయ ఓబీసీ మహాసభ గోడ పత్రికలను విడుదల చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల..



**మిర్యాలగూడ, జులై 27 (జనంసాక్షి)**
దేశంలో మొదటిసారిగా ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు ఆగస్టు 7వ తేదీన ప్రకటించిన సందర్భంగా గోవా రాష్ట్రంలో పెద్ద ఎత్తున అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.గోవా యూనివర్సిటీలో జరిగే మహాసభకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేసి అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీలకు విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాలలో మేమెంతో మాకంత వాటా దక్కాలని,దేశవ్యాప్తంగా తక్షణమే బిసి కులగణన నిర్వహించి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీల రిజర్వేషన్లు పెంచాలని బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ గారికి పంపించిన ఆర్డినెన్స్ ను గవర్నర్ బీసీలపై సానుకూల దృక్పథం తో నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య,దోనేటి శేఖర్,మహేష్ కుమార్ హరి నవీన్ ఆదిత్య శివశంకర్ నాగరాజు చంటి అంజి రాజు లోకేష్ అఖిల్ శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆకృతి డెవలపర్ నుంచి మాకు న్యాయం చేయండి

### నరాల ఏస్.బోడపట్ల ఇస్తారి






**భువనగిరి, జులై 30 (జనంసాక్షి)**
వ్యవసాయ భూములను అక్రమంగా కబ్జా చేసిన ఆకృతి డెవలపర్స్ నుంచి మాకు న్యాయం చేయండి అంటూ, రైతు నరాల సత్తయ్య, బోడపట్ల ఇస్తారి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో, భువనగిరి పట్టణ శివారులో మా తాతల కాలం నాటి భూమి సర్వే నెంబర్ 83, 88 పట్టాదార్ పాస్ పుస్తకాలు మా పేర మూడు ఎకరాలు కలిగి ఉన్నట్లు తెలిపారు. అక్రమంగా ఆకృతి డెవలపర్స్ శ్రీ గురు హెూమ్స్ నిర్వాణ ఏ సంకీర్త్ రెడ్డి, సామల సురేందర్ లు ఆక్రమించడమే కాకుండా మా మీద దాడులకు పాల్పడుతూ, కిరాయి రౌడీలతో బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. మీరు ఇక్కడికి రావద్దు అంటూ బెదిరింపులకు హెచ్చరికల తో భయ భ్రాంతులు కలిగిస్తున్నార ని తెలిపారు. వ్యవసాయ బావుల దగ్గరకు వెళ్లే దారిని పూర్తిగా కబ్జా చేసి ఎవరికీ తెలియకుండా చదును చేసి, మాదే అంటున్న ఆకృతి డెవలపర్స్ పై చర్య తీసుకోవాలని , ఇప్పటి వరకు కలెక్టర్, తహసిల్దార్ లకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. బెదిరింపుల విషయమై పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని ఆందోళన వ్యక్తపరిచారు. అక్రమంగా కబ్జా చేసిన వ్యవసాయ భూములను కాపాడి రైతులను ఆదుకోవాలని మొరపెట్టుకుంటున్నారు. ఈ సమస్య నుండి మమ్మల్ని కాపాడాలని వేడుకున్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి మంచి జీవితాన్ని నిర్మించుకోవాలి

### ఎండిఆర్ విద్యా సంస్థల ఛైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి




**హుజూర్ నగర్, జులై 30 (జనంసాక్షి):**
విద్యార్థులు కష్టపడి చదివి మంచి జీవితాన్ని నిర్మించుకోవాలని ఎండిఆర్ విద్యా సంస్థల ఛైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం ఎండిఆర్ హై స్కూల్ నందు విద్యార్థులు మానసిక వికాసానికి మోటివేషనల్ క్లాసెస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువు శ్రీ త్రీవిక్రమానందాచార్యులు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ఇలా ప్రసంగించారు. దేశ భవిష్యత్ నిర్మాణంలో విద్యార్థులు పాత్ర కీలకమైనదన్నారు. విద్యార్థులు గురువులను గౌరవించాలని, తల్లిదండ్రుల పట్ల ప్రేమ భావాలను కలిగి ఉండాలని అటువంటప్పుడు మాత్రమే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యను అభ్యసించేటప్పుడు పూర్తి ఏకాగ్రతతో అభ్యసించాలని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు మానసిక ఉల్లాసం ఎంత ముఖ్యమో శారీరక ఉల్లాసం కూడా అంతే ముఖ్యమని దాని కొరకు ప్రతిరోజు 30 నిమిషాల పాటు ఆటలాడాలని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు విదేశాల్లో స్థిరపడాలని, తల్లిదండ్రులను కుటుంబాన్ని దేశాన్ని వదిలేసి వెళ్లిపోతున్నారని అలాకాకుండా మన చదువు దేశానికి, తల్లిదండ్రులకి, సమాజానికి ఉపయోగపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం డి ఆర్ ప్రిన్సిపల్ నలబోలు భూపాల్ రెడ్డి, ఏవో నర్సిరెడ్డి, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## రేషన్‌కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

ఖాతాలో జమ చేశాం.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఏక కాలంలో 2లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ ద్వారా రైతుల ఖాతాలో జమ చేసిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం. కార్పోరేట్ స్థాయిలో వైద్యం చేయించడం కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని 5లక్షల రూపాయల నుండి 10 లక్షల ప్రభుత్వం పెంచింది అని అన్నారు..ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠీ,ఆర్ డి ఓ రమణ రెడ్డి, డియస్ ఓ వెంకటేశ్వర్లు, డి యం సతీష్,,యం ఆర్ ఓ రమకాంత్ శర్మ,ఎంపీడీఓ సుజాత, ఏఓ శ్రావణ కుమారి,డిటి అర్షద్,మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, డిసిసి అధ్యక్షులు ఎరుకల వెంకటయ్య గౌడ్,మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, పిఏసియస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి,మాజీ జడ్పీటీసీలు హరి నాయక్, జంగిటి నర్సింహా,వెంకట నర్సింహా రెడ్డి, వైస్ ఎంపీపీ యాది గౌడ్,మాస భాస్కర్,నర్సిరెడ్డి,ఆర్ ఐ సుజాత, రామారావు,ప్రభుత్వ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రేషన్ కార్డు ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి





జిల్లాలోని ప్రధాన సమస్యలపై చర్చించి 15 తీర్మానాలు చేశామని, తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని రాష్ట్ర నాయకత్వం ప్రకటించారని యానాల దామోదర్ రెడ్డి తెలిపారు. విలేఖరుల సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులతో పాటు జిల్లా సమితి సభ్యులు ఎలగందుల అంజయ్య, ఉప్పల శాంతి కుమార్, మూల పోచయ్య, వడ్లకొండ భారతమ్మ, మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, నాయకులు గనబోయిన వెంకటేష్, పులిపలుపుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష తులసి పూజ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం బదరీ నారాయణ తిరునక్షత్ర వేడుకలు ఆండాళ్ గోష్టి భక్త బృందం ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి సహస్ర నామాలతో లక్ష తులసి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా లోకానికి అష్టాక్షరీ మంత్ర ప్రదాత అయిన నారాయణోడి పుట్టినరోజు ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణంలోని అష్టాక్షరి మంత్ర దీక్ష పొందిన భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సహస్రనామాలతో స్వామివారికి లక్ష తులసి పూజ నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాలు అందజేశారు. నేడు శ్రీ సుదర్శన జయంతిని పురస్కరించుకొని ఆలయంలో ఉదయం 10 గంటల నుండి శ్రీ సుదర్శన మహాయాగాన్ని నిర్వహిస్తున్నట్లు వేణుగోపాలచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



# ప్లాంటేషన్ పోడుకు వెళ్తున్న జేసీబీల అడ్డగింత

- ప్రత్యామ్నాయంచూపిపనులు చేయండి
- పోడుదారులు ఎఫ్‌డీవో హామీతో అందోళన విరమణ



**కారేపల్లి, జూలై30(జనంసాక్షి) :**
ప్లాంటేషన్ పోడులో ఫారెస్టు అధికారులు పనులు ప్రారంభించారు. ప్లాంటేషన్ పోడుపై పోడుదారులు, ఫారెస్టు మధ్య వివాదం సాగుతూ ఉద్రిక్తలకు దారితీసి కేసుపెట్టుకునే వరకు వచ్చింది. ఈక్రమంలో ఫారెస్టు అధికారులు వివాదస్పద ప్లాంటేషన్ పోడులో మంగళవారం నుండి పనులు ప్రారంభించారు. ఖమ్మం రూరల్ ఏసీపీ పరిధిలోని పోలీస్ సిబ్బంది సీఐ తిరుపతిరెడ్డి, కారేపల్లి, కామేపల్లి ఎస్సైల ఆధ్వర్యంలో బందోబస్తు మధ్య ఫారెస్టు అధికారులు బుధవారం కూడా పనులు చేయటానికి 9 జేసీబీలతో ప్లాంటేషన్ పోడుకు వెళ్తుండగా పోడుదారులు అడ్డుకున్నారు. మూడు జేసీబీలను అడ్డుకోని తమకు ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే ప్లాంటేషన్‌లో పనులు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు, పారెస్టు అధికారులు, పోడుదారులతో మాట్లాడారు. పోడుపై హక్కులు తెచ్చుకుంటే మీ జోలికి రామన్నారు. ప్లాంటేషన్ వేయాలని లక్ష్యం కోసం ప్రత్యామ్నాయం పోడు చూపుతామని మభ్యపుచ్చి మా జీవితాలు ఆగం చేయాలని చూస్తున్నారని పోడుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంతోమాట్లాడి పట్టాలు తేచ్చుకోవాలని తమ విధులకు ఆటంకం కల్పించవద్దని సూచించారు. ప్లాంటేషన్ పోడు కోసం మాత్రమే ప్రత్యామ్నాయం పోడు చూపుతామని ఫారెస్టు అధికారులే హామీ ఇచ్చారని, ఇప్పుడు ప్రభుత్వం ద్వారా హక్కు తెచ్చుకోవాలని చెప్పటం ఎంతవరకు సమంజసమన్నారు. కేసులు పెట్టి నిర్భందాలు పెట్టిన మా పోడుదక్కేవరకు పోరాటం ఆగేదిలేదని తేగేసి చెప్పారు.

**ఖమ్మంలో చర్చిద్దాం రండి - ఎఫ్‌డీవో వెంకన్ననాయక్**

ప్లాంటేషన్ పనులకు అడ్డుచెప్పవద్దని ప్లాంటేషన్ పోడుదారుల సమస్యలపై ఖమ్మం ఫారెస్టు కార్యాలయంలో చర్చిద్దామని ఎఫ్‌డీవో వెంకన్న నాయక్ అన్నారు. పోడుదారులతో మాట్లాడిన ఆయన జేసీబీలను వదిలివేయాలని రెండురోజుల తర్వాత సమస్యలపై చర్చిద్దామన్నారు. దీంతో పోడుదారులు జేసీబీలను వదిలివేశారు.



## ముత్యాలగూడెం పాఠశాలకు బల్లా,కుర్చీల వితరణ

**కారేపల్లి, జూలై30(జనంసాక్షి):**
కారేపల్లి మండలం ముత్యాలగూడెం ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయ దంపతులు పాయం పాపారావు-పల్లవి లు బల్లా, కుర్చీలు లను వితరణ చేశారు. బుధవారంపాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయ దంపతులు బల్లా, కుర్చీలను ఎంఈవో దుగ్గిరాల జయరాజు చేతులమీదిగా పాఠశాలకు అందజేశారు. దాతలైన ఉపాధ్యాయ దంపతులుఎంఈవో అభినందించారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం శారద, ఉపాధ్యాయులు వి.శ్రీనివాసరావు, వి.జయ, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ**





**మునగాల, జూలై 30 (జనంసాక్షి):**
పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రేషన్ కార్డు పేద ప్రజల జీవితంలో చాలా కీలకమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. పది సంవత్సరాలుగా ఒక పేద కుటుంబానికి రేషన్ కార్డు, ఇండ్లు ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేస్తున్నామన్నారు. రేషన్ కార్డు జారీ నిరంతరంగా కొనసాగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నా మని అన్నారు. ఎవరైనా అర్హులు దరఖాస్తు చేసుకుంటే వెంటనే పరిశీలించి రేషన్‌కార్డు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పుల జయపాల్ రెడ్డి, జానకి రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, ఇతర సిబ్బంది, పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకై పోరాటానికి సిద్ధం కావాలి



**కోదాడ టౌన్ జూలై 30 (జనంసాక్షి)**
ఆర్యవైశ్యులు తమ హక్కుల సాధనకై పోరాటాలకు సిద్ధం కావాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు పి లుపునిచ్చారు. ఆర్యవైశ్యుల హక్కుల సాధనకై ఆగస్టు 3 న హైదరాబాదులో జరగనున్న వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు.సామాజిక సేవలో అగ్ర భాగాన ఉండే ఆర్య వైశ్యులు రాజకీయంగా ఎదిగేందుకు ప్రయత్నించాలన్నారు.రాజకీయంగా ఎదిగినప్పుడే సమాజంలో గుర్తింపు పొందడంతో పాటు అన్ని వర్గాల వారికి సేవ చేసే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర జనాభాలో మూడు శాతంగా ఉన్న ఆర్యవైశ్యులకు ఎన్నికలలో సీట్లను కేటాయించేందుకు ఏ రాజకీయ పార్టీ కూడా అంతగా ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో ఆర్యవైశ్యుల సత్తా ఏమిటనేది రాజకీయ పార్టీలకు తెలుస్తుందన్నారు.సమావేశంలో వైశ్య సంఘం నాయకులు గరిన శ్రీధర్, పైడిమర్రి వెంకట్ నారాయణ,వంగవీటి రామారావు, పైడిమర్రి నారాయణరావు, వెంపటి మధు,ఓరుగంటి ప్రభాకర్,నూనె నాగన్న, పురుషోత్తం, జనార్ధన్,బండారు శ్రీనివాసరావు,ఇమ్మడి అనంత చక్రవర్తి,వంగవీటి భరత్ చంద్ర,యాదా కిరణ్ కుమార్,కొండే రవికుమార్,ఇరుకుల చెన్నకేశవరావు,గుండా ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే కుటుంబ అభివద్ధి

## మైనారిటీ గురుకులంలో బేటి బచావో బేటి పడావో

**కారేపల్లి, జూలై30(జనంసాక్షి):**
ఖమ్మం సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడా కార్యక్రమాలలో భాగంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త ఎస్డీ సమీన్ కారేపల్లి లోని మైనారిటీ గర్ల్స్ హాస్టల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు బాలికలు చదువుకుంటే, వారు మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు. బాలిక విద్య వారి కుటుంబాలను పేదరికం నుండి బయటపడేలా చేస్తుందన్నారు. పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత అంటే వారి శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవడం ముఖ్యమన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యాన్ని కాపాడుకోవటంతోపాటు వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. ఆడపిల్లల రక్షణకు సంబంధించి, భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు, చట్టాలు అమలు చేస్తున్నాయన్నారు. బాలికా విద్యను ప్రోత్సహించడానికి బేటీ బచావో బేటీ పఢావో వంటి పథకాలు, లైంగిక వేధింపుల నుండి రక్షణ కు పోస్కో చట్టం వంటివి ఉన్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపల్ సావిత్రి, బోధన సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.






# ప్రత్యామ్నాయ పోడుతోనే సమస్య పరిష్కారం - ప్రజాసంఘాలు

కారేపల్లి, జూలై30(జనంసాక్షి):
ఫారెస్టు అధికారులు తమ టార్గెట్ పూర్తిచేయటంకోసం పేదలైన పోడ ుదారులను బలి చేయటం భావ్యం కాదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, సహాయకార్యదర్శి యర్రా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు ఉన్నారు. పోడు సమస్యపై ఫారెస్టు, పోలీసులతో అధికారులతో మాట్లాడిన అనంతరం వారు మాట్లాడుతూ 2007లో పోడు హక్కులు ఇచ్చే సమయంలో ప్రస్తుతం ప్లాంటేషన్ పోడు ఉన్న ప్రాంతాలను సాగుచేస్తున్నపేదలను హద్దులుగా చూపి హక్కుపత్రాలు ఇచ్చారన్నారు. సాంకేతిక కారణాలతో ఆవాడు హక్కులు కల్పించలేదన్నారు. తర్వాత కాలంలో పేదల సాగు పోడును ప్లాంటేషన్‌కోసం ప్రత్యామ్నాయ పోడు ఇస్తామని పేరుతో పోడుకు తీసుకోని వారిని ఇబ్బందులకు గురిచేయటం ఎంతవరకు సమజసమ న్నారు. ఫారెస్టు ఉన్నతాధికారులు గడువులు పెట్టి కాలయాపన చేయకుండా సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యకాస నాయకులు తాళ్లపల్లి కృష్ణ, పండుగ కొండయ్య, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు, ఎఫ్ఆర్సీ కమిటీ అధ్యక్షులు వజ్జా రామారావు, కరపటి సీతారాములు, మంగిలాల్, లక్ష్మయ్య, సీఐటీయు మండలకన్వీనర్ కే.నరేంద్ర, బాదావత్ శ్రీను, పోడుదారులు, కరపటి అరుణ, మల్లమ్మ, వెంకమ్మ, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అంశాలపై అవగాహన కల్పించిన డి.ఎస్.పి. శ్రీధర్ రెడ్డి

**చిలుకూరు,జూలై 30(జనంసాక్షి):**
మండలంలోని రామాపురం గ్రామంలో చిలుకూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా కోదాడ డి.ఎస్.పి. శ్రీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న ప్రజా భరోసా కార్యక్రమాలలో భాగంగా గ్రామ ప్రజలకు సామాజిక అంశాలపై, చట్టాలపై, శిక్షలపై, వ్యక్తుల సత్ప్రవర్తన, సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలు వంటి అంశాలపై అవగాహన కల్పించడానికి వచ్చామని అన్నారు. పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలని, సమస్యలు సృష్టించవద్దు అని అన్నారు. గ్రామంలో ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని, క్షణికావేశ స్వార్థంతో, అత్యాశతో ఇతరులకు హాని చేయవద్దని, నేరాలకు పాల్పడవద్దని కోరారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గ్రామంలో నిఘా ఉంచా మని అన్నారు. గ్రామం శాంతి యుతంగా ఉంటే గ్రామ అభివృద్ధి జరగడంతో పాటు యువత సన్మార్గంలో నడుస్తారని అన్నారు. మహిళలను గౌరవించాలని, మహిళల పట్ల దాడులకు పాల్పడ కూడదని కోరారు. నేరాలకు పాల్పడం వల్ల జీవితం జైలు పాలవు తుందని చట్టాలు బలోపేతంగా ఉన్నాయని ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామస్తులు డి.ఎస్.పి. ఎస్.ఐ లకు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో CI రజిత రెడ్డి, ఎస్.ఐ సురేష్ రెడ్డి, స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.